# దత్తాత్రేయోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

దత్తాత్రేయోపనిషత్తు అథర్వణవేదంలోనిది. ఉపనిషత్తు అనే పదానికి అర్థం శాస్త్రాలలో ఈ విధంగా చెప్పబడింది. "**ఉపనిషీదతి**" ఇత్యుపనిషదం అని నిర్వచనము. అంటే "**ఉప**" అనగా సమీపమునకు "**నిషీదతిః**" చేర్చునది, లేక తీసుకుని వెళ్ళేది అని తాత్పర్యము. దేనిని తీసుకువెళ్ళేది లేక ఎక్కడికి చేర్చేది? అనంటే బ్రహ్మతత్వం దగ్గరకు సాధకులను తీసుకుని వెళ్ళేది. అనగా పరతత్వవిచారణలో భాగంగా మనిషి, ప్రకృతి, సృష్టి, దేవుడు, ఆత్మ, పరమాత్మ మొదలైనటువంటి వేదాంతీ విషయాలను ఉపదేశించడం ద్వారా సమాజంలోని వ్యక్తులను ఆలోచింపజేసి, సాధన ద్వారా తమను తాము ఈ ఉపదేశాలకు అనుగుణంగా మార్చుకుని, అనగా, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనబడే "**అరిషడ్వర్గాలు**" మనలోనే ఉంటూ మనలను అన్నివిధాలా చెడిపోయి పతనం చెందేస్థాయికి చేర్చే ఈ అరిషడ్వర్గాలనే ఆరు అంతశ్శత్రువులను, ప్రాణామాయప్రత్యాహార, యమనియమ, ఆసన, ధ్యాన, సమాధి. మొదలైన యోగసాధనలద్వారా నియంత్రించడం ద్వారా ఆత్మ– పరమాత్మల ఉనికిని, తాను ఎవరు, తన ఉనికి ఏమిటి, తను ఎలా జన్మించాడు, ఎందుకు జన్మించాడు, జన్మసాఫల్యం ఏమిటి, మరుజన్మ లేకుండా ఉండాలంటే ఏమిటి ఉపాయము. మొదలైనటువంటి సత్యశోధన చేయించి చివరికి అసలు తత్వం దాకా తీసుకుని వెళ్ళేది ఉపనిషత్తు ఇంత తెలిసిన తరువాత సాధనల ద్వారా పుట్టిన జీవులు చేరేది, చేరవలసిందీ పరమాత్మదగ్గరకే కనుక అక్కడికి వ్యక్తులను చేర్చేదే ఉపనిషత్తు అని ఈ ఉపనిషచ్ఛబ్దానికి అర్థాలు, నిర్వచనాలు పలురకాలుగా తెలుస్తున్నాయి శాస్త్రాలయందు.

## దత్తాత్రేయుడి రహస్యము

భగవంతుడి అవతారాలు రెండు విధములు. అవి 1. **ధర్మావతరాలు** 2. **జ్ఞానావతారాలు.** మొదటివైన ధర్మావతారాలు రామావతారము, కృష్ణావతారము మొదలైనవి. ధర్మావతారాలనగా భగవద్గీతలో చెప్పినట్టు

**"యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత।**
**అభ్యుత్థానమధర్మస్య తదాఽఽత్మానం సృజామ్యహమ్॥"**

లోకంలో ధర్మం నశించి అధర్మ పేట్రేగిపోయిన సందర్భంలో నేను పలురూపాలలో అవతరించి, దుష్టశిక్షణ–శిష్టరక్షణ చేసి మరల ధర్మాన్ని నిలబెడతాను అని గీతలో పరమాత్మ చెప్పాడు. కనుక ఆ క్రమంలో భగవంతుడు ధరించినరూపాలు రామకృష్ణాదులు ధర్మావతారాలు. ఇవి హయగ్రీవుడు, దత్తాత్రేయుడు మొదలైన ఇరవైయ్యారు అవతారాలు. వీటి లక్ష్యమేమనగా, ప్రపంచమంతా జాడ్యమేర్పడి, ప్రజలంతా ఎందుకు బతుకుతున్నారో తెలియక జంతువులవలె కేవలం తినడం, తిరగడం, నిద్రపోవడంవంటి అలసత్వానికి నిదర్శనలుగా జీవితాన్ని వెళ్ళదీయడం, ఆ క్రమంలో అహంకారం ప్రబలి తామంటే తామే గొప్ప అంటూ ఇతరులను ఆక్రమించి, రమించి, హింసించడం మొదలైన దుర్గుణాలతో ఆసాంతం అజ్ఞానచీకట్లలో కళ్ళుమూసుకుపోయిన తీరులో తిరుగాడే జగతికి అసలు తత్వం ఏమిటో ఎరుకపరచడానికై వెడలిన అవతారాలన్నమాట. అటువంటి జ్ఞానవతారాలలో ఒకటైన దత్తాత్రేయుని అవతారము వాఙ్మయంలో పలుచోట్ల కనిపిస్తుంది.

## దత్తాత్రేయ శబ్దనిష్పత్తి

ఈ దత్తాత్రేయోపనిషత్తుకి దేవతయైన దత్తాత్రేయునికి ఆ పేరు ఎలా వచ్చింది అంటే. బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ముగ్గురూ అత్రిమహర్షి తీవ్రమైన తపస్సుకి ప్రత్యక్షమైనారు కృతయుగంలో ఒకానొక సందర్భంలో ఋషి తపస్సుకు లక్ష్యం ఏమిటి

అంటే ఈ అండపిండ బ్రహ్మాండాలను నడిపించే తత్వమేదో అది నాకు ప్రత్యక్షం కావాలి అని. ఆ సందర్భంగా త్రిమూర్తులు ముగ్గురూ ఒక తేజ పుంజంగా అతని ఎదుటకు వచ్చి నిలిచారు. అపుడు ఋషి అచ్చెరువొంది "అదేమిటి నేను మీలో ఎవరిని గురించీ తపస్సు చేయలేదే" అనీ, "సర్వజగత్కారణులెవరో వారిని గురించి కదా తపసు చేసాను" అని వాపోతాడు. అపుడు వారు "మహర్షీ, ఏ ఓంకారాన్నీ జపిస్తూ ఆ ఓంకారం వల్ల తెలియబడే మూర్తి ఎవరో ఆ మూర్తికి ప్రతినిధులమూ ప్రత్యక్షసాక్షులమూ మేమే" అంటూ ఆ తేజఃపుంజంలో నుండి సెలవిచ్చారు. అప్పుడు ఋషిదంపతులు అత్రిఅనసూయ "మీరు ముగ్గురూ కలిసిన తత్వం మా కడుపున సంతానంగా పుట్టాలి" అని త్రిమూర్తులను వరం కోరుతుంటారు. అపుడు "మమ్మల్ని మేము మీకు సమర్పించుకుంటున్నాము, ఇచ్చివేస్తున్నాము" అన్నారు. ఆ విధంగా "దత్తుడు అంటే ఇవ్వబడినవాడు. అత్రికుమారుడు కనుక ఆత్రేయుడు వెరసి దత్తాత్రేయుడు" అని పిలవబడినవాడు. త్రిమూర్తులకు నిదర్శనంగా వారివారి అంశలతో కళలతో, మూడుముఖాలు, ఆరుచేతులతో చక్రం, శూలం, జపమాల మొదలైన వాటిని ధరించి అనసూయ కడుపున పుడతాడు దత్తాత్రేయుడు. "**బ్రహ్మభూతే సోమరూపస్తు దత్తాత్రేయో హర్తిస్తథా। దుర్వాసా రుద్రరూపోఽసౌ పుత్రత్వంతే ప్రపేదిరే॥**" అన్న పురాణవచనమిక్కడ ప్రమాణం.

### దత్తాత్రేయుడు – శ్రీహరి

ముందు చూపిన పురాణవాక్యంలో చెప్పినట్టు త్రిమూర్తులలో బ్రహ్మచంద్రుడి కళలతోనూ, శ్రీహర దత్తుడిగానూ, రుద్రుడు దూర్వాసుడిగానూ దత్తాత్రేయుడి ప్రవేశించి స్థూలంగా దత్తాత్రేయుడి రూపమేర్పడింది. ఏతావతా మిగిలిన మూర్తులిద్దరూ అంగాలుగా ఉండి శ్రీహరి ప్రధానంగా కలిగిన అవతారం దత్తాత్రేయావతారం. ఈ అవతారం లక్ష్యం జ్ఞానబోధ చెయ్యడం. ఈ ఉపనిషత్తు అదే చెబుతోంది. జ్ఞానం

కావాలనుకునేవారు ఈ ఉపనిషత్తులో చెప్పిన పద్ధతిలో దత్తాత్రేయుడిని గురువుగా ఉపాసన చేయాలి అని.

## దత్తాత్రేయోపనిషత్తు స్వరూపం – ఉపసంహారం

అధర్వవేదాంతర్గతమైన ఈ దత్తాత్రేయోపనిషత్తులో మూడు ఖండాలున్నాయి. మొదటిఖండంలో ఆయా అక్షరసంఖ్యలో ఉన్న ఐదారు మంత్రాలు చెప్పబడ్డాయి. వాటన్నిటికీ సదాశివుడు ఋషి, దత్తుడు దేవత. వాటిలో మొదటిది ఏకాక్షర మంత్రము. గాయత్రిఛందస్సు. రెండవది షడక్షరమంత్రము. ఋషి, దేవత ఛందస్సు ముందు మంత్రంలోనివే. మూడోమంత్రం అష్టాక్షరాత్మకం. నాలుగో మంత్రం పన్నెండు అక్షరాలు కలిగినది. జగతీ ఛందస్సు. ఐదవ మంత్రం పదహారక్షరాలు కలది. ఆరవమంత్రం పద్నాలుగు అక్షరాలు కలది. ఈ ఖండంలో దత్తస్వామి పలురూపాలతో స్తుతించబడతాడు. విష్ణువుగానూ, దిగంబరుడిగాను, బాలపిశాచిగాను. ఈ ఖండములోని మంత్రాల ఉపాసన చేయడం వల్ల పలు గర్భాలలో పుట్టి రకరకాల బాధలు అనుభవించడం అనేవి తప్పుతాయి. రెండవఖండంలో దత్తాత్రేయమాలా మంత్రం, ఆ మంత్రజపం వర్ణించబడ్డాయి. ఈ ఖండంలో అనేక దత్తబీజాక్షరాలూ, దత్తరూపాలూ ఉపదేశించబడ్డాయి. మహాజ్ఞానిగాన, బాలోన్మత్తుడిగానూ, అవధూతగానూ ఉపాసించబడుతున్నాడు. ఈ ఖండలో చెప్పబడ్డ మంత్రోపాసనవల్ల తీవ్రమైన ఈతి బాధలు, భయంకరమైన, శత్రువులచే ప్రయోగించబడిన చేతబడులవలన కలిగే కష్టాలూ, వ్యాధులూ, దరిద్రమూ నశించి వాటిని ప్రయేగించిన శత్రువులనే నశింపజేయడం జరుగుతుంది. ఈ దత్తాత్రేయోపాసన గురించి మొదట బ్రహ్మ శ్రీహరిని కోరగా ఆయన బ్రహ్మకు ఉపదేశిస్తాడు. అటువంటి ఈ దత్తాత్రేయోపనిషత్తులోని మూడవఖండలో దత్తుని అష్టమూర్తులు, అష్టమంత్రాలు, ఫలశ్రుతి చెప్పబడినాయి. ఈ ఉపనిషత్తును ఎవరు అధ్యయనం చేస్తారో వారు లక్షసార్లు

గాయత్రిమంత్రజపం చేస్తే కలిగే ఫలితాన్నీ, పదివేలకోట్ల ఓంకారాన్ని జపిస్తే వచ్చే ఫలితాన్నీ, మహారుద్రసూక్తాన్నీ లక్షసార్లు చేసిన ఫలితాన్నీ పొందగలరు. గోహత్య మొదలైన మహాపాతకాలన్నీ దీనివల్ల హరించబడతాయి. సమస్త దురాచారాలనుండీ పునీతుడౌతాడు. సకలమంత్రవేత్త, జీవన్ముక్తుడూ ఔతాడు. ఇదీ అథర్వవేదంలోని ఈ దత్తాత్రేయోపనిషత్తుయొక్క మహిమ. ఓం తత్సత్ ॥

స్వస్తి

# దత్తాత్రేయోపనిషత్

**శ్లో.** దత్తాత్రేయీబ్రహ్మవిద్యాసంవేద్యానందవిగ్రహం ।
త్రిపాన్నారాయణాకారం దత్తాత్రేయముపాస్మహే ॥

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ దత్తాత్రేయోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం**

సత్యక్షేత్రే బ్రహ్మా నారాయణం మహాసామ్రాజ్యం కిం తారకం తన్నో బ్రూహి భగవన్నిత్యుక్తః సత్యానంద చిదాత్మకం సాత్త్వికం మామకం ధామోపాస్వేత్యాహ । సదా దత్తోఽహమస్మీతి ప్రత్యేతత్సంవదంతి యేన తే సంసారిణో భవంతి నారాయణేనైవం వివక్షితో బ్రహ్మా విశ్వరూపధరం విష్ణుం నారాయణం దత్తాత్రేయం ధ్యాత్వా సద్వదతి । దమితి హంసః । దామితి దీర్ఘం తద్బీజం నామ బీజస్థం । దామిత్యేకాక్షరం భవతి । తదేతత్తారకం భవతి । తదేవోపాసితవ్యం విజ్ఞేయం గర్భాదితారణం । గాయత్రీ ఛందః । సదాశివ ఋషిః । దత్తాత్రేయో దేవతా । వటబీజస్థమివ దత్తబీజస్థం సర్వం జగత్ । ఏతదైవాక్షరం వ్యాఖ్యాతం ॥

**దత్తాత్రేయషడక్షరమంత్రః**

వ్యాఖ్యాస్యే షడక్షరం । ఓమితి ప్రథమం । శ్రీమితి ద్వితీయం । ఓం ఇతి ద్వితీయం । హ్రీమితి తృతీయం । క్లీమితి చతుర్థం । గ్లౌమితి పంచమం । ద్రామితి షట్కం । షడక్షరోఽయం భవతి । సర్వసంపద్వృద్ధికరీ భవతి । యోగానుభవో భవతి ।

గాయత్రీ ఛందః । సదాశివ ఋషిః । దత్తాత్రేయో దేవతా । ఓం శ్రీం హ్రీం క్లీం
గ్లౌం ద్రాం ఇతి షడక్షరోఽయం భవతి । ద్రమిత్యుక్త్వా ద్రామిత్యుక్త్వా వా
దత్తాత్రేయాయ నమ ఇత్యష్టాక్షరః । దత్తాత్రేయాయేతి సత్యానందచిదాత్మకం ।
నమ ఇతి పూర్ణానందకవిగ్రహం । గాయత్రీ ఛందః । సదాశివ ఋషిః ।
దత్తాత్రేయో దేవతా । దత్తాత్రేయాయేతి కీలకం । తదేవ బీజం ।
నమః శక్తిర్భవతి । ఓమితి ప్రథమం । ఆమితి ద్వితీయం । హ్రీమితి తృతీయం ।
క్రోమితి చతుర్థం । ఏహీతి తదేవ వదేత్ । దత్తాత్రేయేతి స్వాహేతి
మంత్రరాజోఽయం ద్వాదశాక్షరః । జగతీ ఛందః । సదాశివ ఋషిః ।
దత్తాత్రేయో దేవతా । ఓమితి బీజం । స్వాహేతి శక్తిః । సంబుద్ధిరితి కీలకం ।
ద్రమితి హృదయే । హ్రీం క్లీమితి శీర్షే । ఏహీతి శిఖాయాం । దత్తేతి కవచే ।
ఆత్రేయేతి చక్షుషి । స్వాహేత్యస్త్రే । తన్మయో భవతి । య ఏవం వేద ।
షోడశాక్షరం వ్యాఖ్యాస్యే । ప్రాణం దేయం । మానం దేయం ।
చక్షుర్దేయం । శ్రోత్రం దేయం । షడ్దశశిరశ్ఛినత్తి షోడశాక్షరమంత్రో న దేయో భవతి ।
అతిసేవాపరభక్తగుణవచ్ఛిష్యాయ వదేత్ । ఓమితి ప్రథమం భవతి ।
ఐమితి ద్వితీయం । క్రోమితి తృతీయం । క్లీమితి చతుర్థం । క్లూమితి
పంచమం । హ్రామితి షష్ఠం । హ్రీమితి సప్తమం । హ్రూమిత్యష్టమం ।
సౌరితి నవమం । దత్తాత్రేయాయేతి చతుర్దశం । స్వాహేతి షోడశం ।
గాయత్రీ ఛందః । సదాశివ ఋషిః । దత్తాత్రేయో దేవతా । ఓం బీజం ।
స్వాహా శక్తిః । చతుర్థ్యంతం కీలకం । ఓమితి హృదయే । క్లాం క్లీం
క్లూమితి శిఖాయాం । సౌరితి కవచే । చతుర్థ్యంతం చక్షుషి ।
స్వాహేత్యస్త్రే । యో నిత్యమధీయానః సచ్చిదానంద సుఖీ మోక్షీ భవతి ।
సౌరిత్యంతే శ్రీవైష్ణవ ఇత్యుచ్యతే । తజ్జాపీ విష్ణురూపీ భవతి ।
అనుష్టుప్ ఛందో వ్యాఖ్యాస్యే । సర్వత్ర సంబుద్ధిరిమానీత్యుచ్యంతే ।
దత్తాత్రేయ హరే కృష్ణ ఉన్మత్తానందదాయక । దిగంబర మునే బాలపిశాచ

జ్ఞానసాగర ఇత్యుపనిషత్ । అనుష్టుప్ ఛందః । సదాశివ ఋషిః । దత్తాత్రేయో దేవతా దత్తాత్రేయేతి హృదయే । హరే కృష్ణేతి శీర్షే । ఉన్మత్తానందేతి శిఖాయాం । దాయకమున ఇతి కవచే । దిగంబరేతి చక్షుషి । పిశాచజ్ఞానసాగరేత్యస్త్రే । అనుష్టుభోఽయం మయాధీతః । అబ్రహ్మజన్మదోషాశ్చ ప్రణశ్యంతి । సర్వోపకారీ మోక్షీ భవతి । య ఏవం వేదేత్యుపనిషత్తు ॥

**ఇతి ప్రథమః ఖండః**

ఓమితి వ్యాహరేత్ । ఓం నమో భగవతే దత్తాత్రేయాయ స్మరణమాత్ర సంతుష్టాయ మహాభయనివారణాయ మహాజ్ఞానప్రదాయ చిదానందాత్మనే బాలోన్మత్త పిశాచవేషాయేతి మహాయోగినేఽవధూతాయేతి అనసూయానందవర్ధనాయాత్రిపుత్రాయేతి సర్వకామఫలప్రదాయ ఓమితి వ్యాహరేత్ । భవబంధమోచనాయేతి హ్రీమితి వ్యాహరేత్ । సకలవిభూతి దాయేతి క్రోమితి వ్యాహరేత్ । సాధ్యాకర్షణాయేతి సౌరితి వ్యాహరేత్ । సర్వమనఃక్షోభణాయేతి శ్రీమితి వ్యాహరేత్ । మహోమితి వ్యాహరేత్ । చిరంజీవినే వషడితి వ్యాహరేత్ । వశీకురువశీకురు వౌషడితి వ్యాహరేత్ । ఆకర్షయాకర్షయ హుమితి వ్యాహరేత్ । విద్వేషయవిద్వేషయ ఫడితి వ్యాహరేత్ । ఉచ్చాటయోచ్చాటయ ఠఠేతి వ్యాహరేత్ । స్తంభయ స్తంభయ ఖఖేతి వ్యాహరేత్ । మారయమారయ నమః సంపన్నాయ నమః సంపన్నాయ స్వాహా పోషయపోషయ పరమంత్రపరయంత్రపరతంత్రాంశ్ఛింధిచ్ఛింధి గ్రహాన్నివారయనివారయ వ్యాధీన్నివారయనివారయ దుఃఖం హరయహరయ దారిద్ర్యం విద్రావయవిద్రావయ దేహం పోషయపోషయ చిత్తం తోషయతోషయేతి సర్వమంత్ర సర్వయంత్రసర్వతంత్రసర్వపల్లవస్వరూపాయేతి ఓం నమః శివాయేత్యుపనిషత్ ॥

**ఇతి ద్వితీయః ఖండః**

య ఏవం వేద । అనుష్టుప్ ఛందః । సదాశివ ఋషిః । దత్తాత్రేయో దేవతా ।
ఓమితి బీజం । స్వాహేతి శక్తిః । ద్రామితి కీలకం । అష్టమూర్త్యష్టమంత్రా
భవంతి । యో నిత్యమధీతే వాయ్వగ్నిసోమాదిత్యబ్రహ్మవిష్ణురుద్రైః
పూతో భవతి । గాయత్ర్యా శతసహస్రం జప్తం భవతి ।
మహారుద్రశతసహస్రజాపీ భవతి । ప్రణవాయుతకోటిజప్తో భవతి ।
శతపూర్వాంఛతాపరాన్పునాతి । స పంక్తిపావనో భవతి ।
బ్రహ్మహత్యాదిపాతకైర్ముక్తో భవతి । గోహత్యాదిపాతకైర్ముక్తో భవతి ।
తులాపురుషాదిదానైః ప్రపాపానతః పూతో భవతి ।
అశేషపాపాన్ముక్తో భవతి । భక్ష్యాభక్ష్యపాపైర్ముక్తో భవతి ।
సర్వమంత్రయోగపారీణో భవతి । స ఏవ బ్రాహ్మణో భవతి ।
తస్మాచ్ఛిష్యం భక్తం ప్రతిగృహ్ణీయాత్ । సోఽనంతఫలమశ్నుతే ।
స జీవన్ముక్తో భవతీత్యాహ భగవాన్నారాయణో బ్రహ్మణమిత్యుపనిషత్ ॥

**ఇతి తృతీయః ఖండః**

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి దత్తాత్రేయోపనిషత్సమాప్తః**